హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 209 | పేజీలు : 08 | ఆదివారం | 09-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత
బీఆర్ఎస్‌కు లేదు

కాల్వలు తవ్వకుండానే అంకితమిచ్చారు: జూపల్లి

రాజకీయాల కోసం ప్రాజెక్టుల అంశాన్ని బీఆర్ఎస్ తెరపైకి తెస్తోందన్న జూపల్లి

పాలమూరు ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ

పాలమూరు-రంగారెడ్డి పూర్తికాకుండానే జాతికి అంకితం చేశారని మండిపాటు

కాంగ్రెస్ 'మొహబ్బత్ కీ దుకాణ్' అసలు రంగు ఇదే: టి. బీజేపీ చీఫ్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు.

మద్యం షాపులు బంద్

- బోనాల పండుగ..హైదరాబాద్‌లో మద్యం అమ్మకాలపై ఆంక్షలు
- బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో మద్యంపై ఆంక్షలు
- హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ పరిధిలో వైన్ షాపులు బంద్
- చార్మినార్ జోన్‌లో 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసివేత
- శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయమన్న పోలీసులు
- స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బుల్లోని బార్లకు మినహాయింపు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

బోనాల పండుగ సందర్భంగా మందుబాబులకు పోలీసులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నగరంలో మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 9న జరగనున్న బోనాల ఉత్సవాల నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నిర్దేశిత సమయాల్లో వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లను మూసివేయనున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నగరంలో జోన్ల వారీగా ఆంక్షలు అమలులో ఉంటాయి.

పెద్ది కుటుంబానికి 2.25 కోట్ల
ఆర్థిక సాయం

దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు కేసీఆర్ కీలక నిర్ణయం

పిల్లల చదువు, ఆయన తల్లి బాగోగుల కోసం ఆర్థిక సాయం

నేడు పెద్ది ఇంటికి కేసీఆర్

- నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్
- అనారోగ్య కారణాలతో ఇటీవల కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించనున్న కేసీఆర్
- పెద్ది కుటుంబానికి 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన కేసీఆర్

మాకు క్షుద్ర రాజకీయాలు తెలియవు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు క్షుద్ర రాజకీయాలు తెలియవు అని పేర్కొన్నారు. క్షుద్ర పూజలంటూ కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు గుడికి వెళ్లడం తప్పా?

సాగునీటి ప్రాజెక్టులకు 5 వేల కోట్ల నిధులు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ,=ం= కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు.....మిగతా 2 లో

నేనేం బాబా బాగేశ్వర్‌ను
కాదు,కానీ..!

విద్యార్థులను నవ్వించిన ప్రధాని మోదీ

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని
- డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారన్న మోదీ
- 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు
- ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్

పొత్తులపై శంకర్ గౌడ్
కీలక వ్యాఖ్యలు

- పొత్తులపై జనసేన తెలంగాణ శాఖ కీలక వ్యాఖ్యలు
- తెలంగాణలో పొత్తులపై శంకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- పొత్తులపై నిర్ణయం పవన్, బీజేపీ నాయకత్వానిదేనని వెల్లడి
- పొత్తు లేకపోతే జనసేన సొంతంగా పోటీ చేస్తుందని స్పష్టీకరణ
- తెలంగాణలో జనసేనకు ఆదరణ పెరుగుతోందని వ్యాఖ్య
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన్న బీజేపీ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో పొత్తులపై జనసేన రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శంకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తుల అంశాన్ని పార్టీ అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ జాతీయ

చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం



హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ

పెద్ది కుటుంబానికి 2.25 కోట్ల

ఆర్థిక సాయం

మొదటి పేజీ రువాయి

ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పరంగా సుదర్శన్ రెడ్డి కుటుంబానికి మొత్తంగా రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయన ఇద్దరు పిల్లలకు చెరో రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనుండగా, వృద్ధాప్యంలో ఉన్న ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం రూ. 25 లక్షలను బ్యాంకులో జమ చేయనున్నారు.పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదర్శన్ రెడ్డి దశదిన కర్మల కార్యక్రమాలు పూర్తయిన తర్వాత జిల్లా ముఖ్య నేతలు సమావేశమై కుటుంబ సంక్షేమానికి సంబంధించిన చర్యలను అమలు అమలు చేస్తారని కేసీఆర్ తెలిపారు

ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

మొదటి పేజీ రువాయి

తెలంగాణ తాగు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రాజెక్టుల అంశాన్ని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. జూరాలలో ఉన్న ప్రసుత నీటిమట్టంతో మొత్తం ఆయకట్టుకు నీరు అందించడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని తెలిపారు.పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు. రూ.80 వేల కోట్లు పట్టే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి, కనీసం కాల్వలు కూడా తవ్వకుండానే జాతికి అంకితం ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 68.5 శాతం వాటా రావాల్సి ఉండగా... కేసీఆర్ హయాంలో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకు మాత్రమే కేటాయింపులు జరగ్గా... ఏపీకి 512 టీఎంసీలు దక్కేలా చేశారని మంత్రి మండిపడ్డారు.

నేడు పెద్ది ఇంటికి కేసీఆర్

మొదటి పేజీ రువాయి

పార్టీ ఆవిర్భావం నుంచి తనకు అత్యంత ఆప్తుడిగా, ముఖ్య అనుచరుడిగా ఉన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన కుటుంబాన్ని స్వయంగా పరామర్శించనున్నారు. ఇందుకోసం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి నేడు ఆయన వెళ్లనున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్టకాలంలో పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందనే భరోసా ఇవ్వనున్నారు.ఈ పర్యటనలో భాగంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబంతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలిసి కేసీఆర్ ధైర్యం చెప్పనున్నారు. కాగా, ఇప్పటికే పెద్ది కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.

మాకు క్షుద్ర రాజకీయాలు

తెలియవు

మొదటి పేజీ రువాయి

అని ప్రశ్నించారు.

రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదు..

స్ట్రెయిట్ రాజకీయాలు మాత్రమే తమకు తెలుసునని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.జి ఆర్ ఎం బి ఎజెండాలో 7 వివాదాస్పద అంశాలు ఉన్నాయని కేటీఆర్ ప్రస్తావించారు.

పొత్తులపై శంకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ రువాయి

నాయకులు నిర్ణయిస్తారని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకునే విషయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పరిధిలోని అంశం పరిధిలోనిది కాదని ఆయన స్పష్టం చేశారు.బీజేపీతో పొత్తు కుదరకపోతే తెలంగాణలో జనసేన సొంతంగా ఎన్నికల బరిలోకి దిగుతుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జనసేనకు ఆదరణ క్రమంగా పెరుగుతోందని చెప్పారు. పవన్ కల్యాణ్ మంచి పనులు చేస్తున్నారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని.. దీంతో ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు.మరోవైపు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు కూడా పొత్తులపై శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.జాతీయ స్థాయిలో బీజేపీ, జనసేన మిత్రపక్షాలుగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో మాత్రం రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా? లేదా? అన్నదానిపై ప్రస్తుతం స్పష్టత లేదు.

మద్యం షాపులు బంద్

మొదటి పేజీ రువాయి

ముఖ్యంగా చార్మినార్ జోన్‌లో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 11 ఉదయం 10 గంటల వరకు (48 గంటలు) మద్యం దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు పూర్తిగా మూసివేయనున్నారు. రాజేంద్రనగర్, గోల్కొండ జోన్లలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి మరుసటి రోజు (ఆగస్టు 10) ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బుల్లోని బార్లకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఇక, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 9 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 10 ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు.బోనాల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మూడు కమిషనరేట్ల పోలీసులు స్పష్టం చేశారు. పండుగ వేళ వేల సంఖ్యలో భక్తులు, ప్రజలు రోడ్లపైకి వస్తారని, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఆంక్షలు విధించామని తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

సాగునీటి ప్రాజెక్టులకు

5 వేల కోట్ల నిధులు

మొదటి పేజీ రువాయి

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

నేనేం బాబా బాగేశ్వర్‌ను

కాదు,కానీ..!

మొదటి పేజీ రువాయి

(ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేదుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళు తున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి.అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

మొదటి పేజీ రువాయి

కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు.ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ 'మొహబ్బత్ కీ దుకాణ్' అసలు రంగు ఇదే: టి. బీజేపీ చీఫ్

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రా లో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ. 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు.హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతా:కంది శ్రీరాములు

కుత్బుల్లాపూర్, ఆగష్టు 08, హైదరాబాద్ పల్స్ న్యూస్ : వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్స్‌లో నిర్వహించిన చేనేత దినోత్సవ సభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌గా కంది శ్రీరాములు నియమితులయ్యారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ కర్నాటి ధనంజయ తనను మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌గా నియమించినందుకు కంది శ్రీరాములు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ను నూతనంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గిరి వర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కంది శ్రీరాములు మాట్లాడుతూ, తనకు పార్టీ అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని, తనపై నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఎంతో కష్టపడి చేనేత వస్త్రాలను తయారు చేస్తున్న కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం, ఉపాధి మరియు అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.మేడ్చల్ అర్బన్ జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలు చేనేత వస్త్రాలను ఎక్కువగా ఉపయోగించేలా ప్రచారం నిర్వహించ చేనేత కార్మికులకు మార్కెట్ సౌకర్యాలు గిట్టుబాటు ధరలు మరియు వారి ఉత్పత్తులకు తగిన గుర్తింపు లభించేలా కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా చేనేత రంగానికి సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీరాములు తెలిపారు. తన నియామకాన్ని పురస్కరించుకుని చేనేత దినోత్సవ సభకు విచ్చేసి తనను అభినందించి, ప్రోత్సహించిన

బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత రంగ ప్రముఖులు, మిత్రులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా ప్రధాన లక్ష్యం చేనేత కార్మికుల సంక్షేమం కోసం పార్టీ నాయకత్వం, కార్యకర్తల సహకారంతో సమిష్టిగా పనిచేస్తాను. నాకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించి, చేనేత రంగ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని కంది శ్రీరాములు అన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం...భవిష్యత్తును రక్షిద్దాం

ఒక్క మొక్క ఎన్నో ప్రాణాలకు ఆధారం, ప్రకృతి మన సంపద, పరిరక్షణ మన బాధ్యత.

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సిటీ డెస్క్: మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో "విజిఅర్ డయాబెటిస్ ఎడ్యుకేషన్" మరియు అవేర్నెస్ చార్టబుల్ ట్రస్ట్ విజయవాడ వారి సహకారంతో మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేసి అసోసియేషన్ సభ్యులతో కలసి మొక్కలు నాటిన మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని విజిఅర్ డయాబెటిస్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ చారిటబుల్

ట్రస్ట్, విజయవాడ వారి సహకారంతో మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరమని, కాలనీవాసులకు పలు రకాల మొక్కలను పంపిణీ చేసి, మొక్కలు నాటడం జరిగినది అని, వేగంగా పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, ప్రతి కాలనీలో కనీసం ఒక మొక్కను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. మొక్కలు కేవలం చెట్లుగా పెరగడమే కాకుండా, ఆక్సిజన్‌ను అందించే ప్రాణదాతలని, వాటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజిఅర్ ట్రస్ట్ ప్రతినిధులు కూడా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, ఖలిదిండి రాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, రమణ రెడ్డి, నాగరాజు, కృష్ణ కుమార్, సచిన్ కుమార్, వరలక్ష్మి, అఖిల రెడ్డి, విజిఅర్ డయాబెటిస్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, హరి బాబు, మహేశ్వర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

పాక్ హనీట్రాప్‌లో భారత వాయుసేన అధికారి..

రక్షణ రహస్యాలు లీక్ చేసిన వింగ్ కమాండర్ అరెస్ట్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సెంట్రల్ డెస్క్: భారతీయ వాయుసేనలో ఆందోళనకర పరిణామం చోటుచేసుకుంది. పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ వేసిన హనీట్రాప్‌లో చిక్కుకుని దేశ రక్షణ రహస్యాలను శత్రువులకు చేరవేసిన ఓ వింగ్ కమాండర్ హోదా కలిగిన అధికారిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు అతడిపై ఆఫిషియల్ సీక్రెట్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి తీహార్ జైలులో జ్యూడీషియల్ కస్టడీకి తరలించారు.

హనీట్రాప్‌తో పక్కా ఇన్‌ఫర్మేషన్ సేకరణ..

సోషల్ మీడియా ద్వారా సదరు వింగ్ కమాండర్‌తో పరిచయం పెంచుకున్న ఓ అజ్ఞాత మహిళ, వీడియో కాల్స్, చాటింగ్ ద్వారా ఆయనను లోబరుచుకుంది. అనంతరం భారత సైనిక దళాల కదలికలు, కీలక వ్యూహాత్మక ప్రాంతాలు, మిలిటరీ యూనిట్ల వివరాలను ఫోటోలు, వీడియోల రూపంలో సేకరించినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. కేవలం దశ రహస్యాలు చేరవేయడమే కాకుండా, తనతో పనిచేసే మరో ఎయిర్‌ఫోర్స్ అధికారి మొబైల్ ఫోన్‌లో సమాచారాన్ని దొంగిలించేలా ఓ ప్రమాదకరమైన స్పైవేర్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి కూడా ఆ వింగ్ కమాండర్ ప్రయత్నించినట్లుగా అధికారులు గుర్తించారు. ఈ మొత్తం తతంగా వెనుక పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు.అయితే, ఈ వ్యవహారాన్ని ముందుగానే గుర్తించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, ఆ అధికారిని కొంతకాలంగా తమ నిఘా పరిధిలో

ఉంచింది. ఆయన అనుమానాస్పద కార్యకలాపాలను నిర్ధారించుకున్న అనంతరం, ఆధారాలతో సహా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించి కస్టడీకి అప్పగించింది.

ఘనంగా శ్రీ సదానందగిరి స్వామి వారి మండల ఆరాధన మహోత్సవం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం రామస్వామి గుట్ట వద్ద శనివారం దశమి పర్వదినాన్ని పునస్కరించుకొని రామస్వామి గుట్ట వద్ద శ్రీ సదానందగిరి స్వామివారి మండల ఆరాధన మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి శిష్యులు ఆలయ కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామివారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీమద్ భగవద్గీత పారాయణం శ్రీ స్వామివారి శిష్య బృందం భక్తులచే గురుపూజ కార్యక్రమం, శ్రీ స్వామివారి మండల ఆరాధనకు వచ్చేసిన మహాత్ముల స్వామీజీల ఆధ్యాత్మిక సత్సంగ ఉపన్యాసలు ప్రవచనలు భక్తులను ఎంతో ఆకర్షించాయి భక్తులు ఈ సందర్భంగా శ్రీ సదానంద గిరి స్వామి వారు రామసామిగుట్ట ఆశ్రమానికి తీరని లోటు అని సదానందగిరి స్వామి రామస్వామి గుట్ట ఆశ్రమానికి గత 12 సంవత్సరాల నుండి పండుగలు పర్వదినాలలో ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో యజ్ఞాలు హోమాలు మహాశివరాత్రికి శివ పార్వతుల కళ్యాణం శ్రీరామనవమికి శ్రీ సీతారాముల కళ్యాణం మరియు తొలి ఏకాదశి పర్వదినాలకు వారి సత్సంగ బోధనలు భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేవారు అని వారు రామస్వామి గుట్ట ఆశ్రమానికి తీరని లోటు అని ఈ సందర్భంగా భక్తులు వారిని గుర్తు చేసుకున్నారు. అనంతరం శివరామకృష్ణ భజన మండలి శ్రీ వెంకటేశ్వర స్వామి భజన మండలి భక్త బృందాలచే భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.



అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు, కమటంగూడం, సాదివెల్లి, గౌరాయపల్లి ధర్మారెడ్డి గూడెం, చిన్న గౌరాయపల్లి, కాచారం గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఈ స్వామివారి శిష్యులు గ్రామ ప్రముఖులు వివిధ గ్రామాలనుంచి విచ్చేసిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సూర్య పిన్నాకిల్-3లో 42 పాఠశాలల విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన

అమీన్‌పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 8: సూర్య ది గ్లోబల్ స్కూల్, అమీన్‌పూర్ క్యాంపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్య పిన్నాకిల్-ల-సీజన్ 3 ఘనంగా సాగింది. ఇందులో 42 పాఠశాలలకు చెందిన 1,200 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఆర్ట్, డ్యాన్స్, బాస్కెట్‌బాల్, ఖో-ఖో పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సూర్య ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్, ట్రస్టీ ఏవిఎల్ ధరిత్రి మాట్లాడుతూ... ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. డ్యాన్స్‌లో మెరు ఇంటర్నేషనల్ స్కూల్, బాస్కెట్‌బాల్‌లో జెనెసిస్ (బాలురు), రాక్‌వెల్ (బాలికలు), ఖో-ఖోలో ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ (బాలురు), సూర్య ది గ్లోబల్ స్కూల్ బాచుపల్లి (బాలికలు) విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచింది.

ఘనంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, ఎండీ. తన్వీర్ జన్మదిన వేడుకలు

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్

హైదరాబాద్ పల్స్ న్యూస్,ఆగస్టు 08, జహీరాబాద్ : జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ మాజీ చైర్మన్ ఎండీ. తన్వీర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్ పట్టణ అధ్యక్షుడు ముజాఫర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎండీ. తన్వీర్ కు చైర్మన్ ఎం. అశోక్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ కోహీర్ స్థానిక ఆసుపత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. వేగంగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తమ ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొందరికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా సోమిరెడ్డి నియామకం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, నర్సింహులపేట : నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బొబ్బ సోమిరెడ్డి ను నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ప్రకటించారు. ఈ నియామకం పై నూతన అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి..

సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, జిల్లా అధ్యక్షురాలు ఉమా, మరియు మండల సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమిరెడ్డి నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

రెయిన్బో పాఠశాలల్లో ఘనంగా బోనాల వేడుకలు

సంప్రదాయాలు--సంస్కృతిని ప్రతిబింబించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ఆగస్టు 08, ఓల్డ్ బోయినపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
సికింద్రాబాద్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లిలో ఉన్న రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో బోనాల పండుగ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దీపారాధన, అమ్మవారి బోనాలు, అమ్మవారి భక్తి గీతాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు భక్తి భావాన్ని, పండుగ సందడిని మరింత పెంచాయి.రెయిన్బో పాఠశాలల అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దివ్యభారతి మేడం స్వయంగా బోనం ఎత్తుకొని కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు పోతురాజులు, అమ్మవారి వేషధారణలతో అలరించి తెలంగాణ జానపద సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రాణం పోశారు.చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, ఉత్సాహభరితమైన నృత్యాలు, భక్తి గీతాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగూర్ బాబు గారు మాట్లాడుతూ, బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.తెలంగాణ సంస్కృతి – సంప్రదాయాలను కాపాడుతూ, వాటిని విద్యార్థులలో పెంపొందించాలనే సందేశంతో నిర్వహించిన రెయిన్బో పాఠశాలల బోనాల వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి : అమరవాది లక్ష్మీనారాయణ

ఘనంగా అల్వాల్ ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం

ఆగస్టు 08, ఆల్వాల్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
ఆర్యవైశ్యులు వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు విద్య, వైద్యం,రాజకీయ రంగాల్లోనూ రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం అల్వాల్లోని వివిఆర్ గార్డెన్లో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరవాది లక్ష్మీనారాయణతో పాటు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజ్ జితేందర్ నాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధికి, ఆర్యవైశ్య సమాజ సంక్షేమానికి కృషి చేయాలని అతిథులు ఆకాంక్షించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గోలి వేణుగోపాల్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుమ్మడవెల్లి శ్రీనివాసులు గుప్తా, కోశాధికారిగా తోడుపునూరి రవి గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బెల్దే రమేష్ గుప్తా, చందా నాగభూషణం, కైలాస రామచందర్, రంగా రవీందర్, తడక వెంకటేష్, స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, తోట నరేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శరణగిరి, సురేష్తో పాటు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, స్థానిక సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరిలో అమరుల యాదిలో బస్సు యాత్రను జయప్రదం చేయండి

కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుకల వెంకటేష్ గౌడ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9 ఆదివారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలోకి ప్రవేశిస్తున్న అమరుల యాదిలో బస్సు యాత్రకు తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గల కల్లు గీత కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ కల్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పునరశీకితం కావడానికి సంఘం నాయకులు గీత కార్మికులు ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతి ముగుస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని 9 ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయవలసిందిగా తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది గీత కార్మికులు వృత్తిలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తని ఈ వృత్తి రక్షణకు కార్మికుల సంక్షేమానికికల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బస్సు యాత్ర ఆగస్టు 9 ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తుందని జిల్లాకు వచ్చిన సందర్భంలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం తెలిపి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు

ఆర్టీఐ కమీషనర్ అయోధ్యా రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎరుకల వెంకటేష్ గౌడ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : అమెరికా దేశంలో దాదాపు 9 రాష్ట్రాల పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ ఇంటర్నేషనల్ అరైవల్స్ లో శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలకడం జరిగిందనీ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని మాతృ దేశంకు వచ్చిన సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తన తోటి మిత్రులతో కలిసి వెళ్లి ఘన స్వాగతం పలికినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సింగిల్ విండో డైరెక్టర్ పాముల రాజు గౌడ్, తుర్కపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట జహంగీర్, ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షుడు కోట సురేష్, ఉద్యమ కారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రమేష్ నాయక్, తుర్కపల్లి టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లారం జగదీష్, సహాయ కార్యదర్శి బండారి శ్రీను, ఉపాధ్యక్షుడు రొయ్యల మధు, దగడ్ రమేష్ తదితరులు ఉన్నారు

ఘటం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం

పిట్ల రాజు ఆధ్వర్యంలో ఘటం నిర్వహణ

ఆగష్టు 08, ఓల్డ్ బోయినపల్లి,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
ఆషాఢ బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్పల్లి శాంతినికేతన్ కాలనీ కల్లు కాంపౌండ్లో పిట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఘటం కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని అక్కడ ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మరియు స్థానికులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.

నారాయణఖేడ్ ఎంఈఓ నిర్లక్ష్యాన్ని విడనాడాలి.. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన

కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, నారాయణ ఖేడ్ :
సెలవు రోజుల్లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నప్పటికీ, నారాయణఖేడ్ మండల విద్యాశాఖ అధికారి (ఎం ఇ ఓ) పట్టించుకోవడం లేదని కేవీపీస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, విద్యా హక్కు చట్టం (ఆర్ టీ ఇ) ప్రకారం అర్హులైన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచిత విద్య కోసం కేటాయించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా పేద, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఈ విద్యా హక్కు అందేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం, ఆర్ టీ ఇ నిబంధనలను అమలు.

ఎంపి చామలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మన్గా నియమితులైన సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరేకార్ శ్రీను, ఎం.డి. కరీం శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి మీడియా విభాగం కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు.

అమ్మాయిలూ.. 'రెంటల్ బాయ్‌ఫ్రెండ్స్'తో జాగ్రత్త: సీ.పీ సజ్జనార్..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, మెయిన్ డెస్క్ :

యువతులకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ కీలక అలర్ట్ చేసారు. రెంటల్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండని సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని హెచ్చరించారు. యువతులు, అమ్మాయిలే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు విసురుతున్న ఈ కొత్త డేటింగ్ ట్రాప్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా "రెంట్-ఎ-బాయ్‌ఫ్రెండ్" ఆఫర్ల పైన హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక హెచ్చరిక చేసారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టింగ్ చేసారు. అమ్మాయిలు, యువతులే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్లు కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆకర్షణీయమైన పోస్టర్లతో సైబర్ క్రిమినల్స్ యువతులకు వల వేస్తున్నారని తెలిపారు. 1 ఆగస్టు స్పెషల్ 50% ఆఫ్' అంటూ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించారని చెప్పుకొచ్చారు. కాఫీ డేట్ - రూ.499, సినిమా డేట్ - రూ.1,249 అంటూ ప్యాకేజీలు ప్రకటించారని తెలిపారు. షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లకు తోడుగా వస్తామంటూ వివిధ ధరలతో సైబర్ క్రిమినల్స్ ఆఫర్లు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఇంటర్నెట్ ..ఆర్టీఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన అందమైన కుర్రాళ్ల ఫోటోలను చూపిస్తూ.. గోప్యత పాటిస్తామని నమ్మిస్తారని పేర్కొన్నారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో క్యూఆర్ కోడ్లు, డిజిటల్ వ్యాలెట్ల ద్వారా డబ్బులు వసూలు చేసి అకౌంట్లను బ్లాక్ చేస్తున్నారని అప్రమత్తం చేసారు. ఆన్‌లైన్ చాటింగ్‌లో సేకరించిన ఫోన్ నంబర్లు, వ్యక్తిగత ఫోటోల ఆధారంగా ఆ తర్వాత బెదిరింపులకు, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడే ప్రమాదం ఉందని

హెచ్చరించారు. డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లు బ్లాక్ చేసి సైబర్ క్రిమినల్స్ మాయం అవుతారని సీపీ సజ్జనార్ వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా, ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఈ సైబర్ ట్రాప్‌లో చిక్కుకుంటే భయపడకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు.

పాకిస్తాన్.. అష్టదిగ్బంధనం: లక్షల్లో రోడ్లపైకి జనం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08 :

పాకిస్తాన్.. ప్రస్తుతం తీవ్ర సవాళ్లు, ఆందోళనలను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పెట్రోలియం లెవీ పన్నులు, విపరీతంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు పెల్లుబుకుతున్నాయి. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. అతివాద ఇస్లామిక్ పార్టీ జమాత్-ఎ-ఇస్లామీ పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వస్తోన్నారు. పన్నుల భారానికి నిరసనగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా నిరసనకారులు ఛక్కా జామ్ నిర్వహించారు. కరాచీ, లాహోర్, పెషావర్, క్వెట్టా, ఇస్లామాబాద్, రావల్పిండి, అబోటాబాద్ వంటి నగరాలను నిరసనకారులు చుట్టుముట్టారు. రోడ్లను దిగ్బంధించారు. దేశవ్యాప్తంగా ధర్నాలు, రహదారుల దిగ్బంధనాల వల్ల ప్రజల సాధారణ జీవనం స్తంభించిపోయింది. ఈ అదనపు పన్నుల భారం నుండి తక్షణమే ఉపశమనం కావాలంటూ నిరసనకారులు మండుటెండల్లో సైతం రోడ్డెక్కారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సారథ్యంలోని అధికార పాకిస్తాన్ ముస్లిం లీగ్- నవాజ్ ప్రభుత్వం అనుసరిస్తోన్న పన్నుల విధానాలను నిరసనకారులు తప్పుపడుతున్నారు. పెట్రోలియం లెవీని ఉపసంహరించుకోవాలంటూ నినాదాలు చేస్తోన్నారు. తక్కువ ధరకే ఇంధనం కావాలంటూ గళమెత్తారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ వ్యతిరేక ప్రదర్శనలన్నింటికీ కూడా జమాత్-ఎ-ఇస్లామీ నాయకత్వాన్ని వహిస్తోంది. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత హఫీజ్ నయీమూర్ రెహమాన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర మంత్రులపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం మొత్తం కూడా ప్రజల ప్రయోజనాలను గాలికొదిలేసి అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే సామాన్యులపై ఈ రకమైన పన్నులను మోపుతున్నారని, దీన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎంఎఫ్ నిబంధనలను అడ్డుపెట్టుకుని పెట్రోలియం పన్నులను తగ్గించలేమని ప్రభుత్వం చెబుతున్న సాకులను రెహమాన్ తోసిపుచ్చారు. పేద ప్రజలు, విద్యార్థులను పన్నుల పేరుతో పీడించడం తగదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటివరకు సేకరించిన భారీ పన్నుల నిధులను ప్రజల కోసం కాకుండా తమ విలాసాలకు వాడుకుంటోన్నారని ధ్వజమెత్తారు. ఈ నిరసనలు ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాకిస్తాన్ లో కొంతకాలంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఊహించని విధంగా ఆకాశాన్నంటుతున్నాయి. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, హార్ముజ్ జలసంధి వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరా

తీవ్రంగా దెబ్బతింది. దీంతో పెట్రోల్ ధర లీటరుకు దాదాపు 459 పాకిస్తానీ రూపాయలకు చేరగా, డీజిల్ ధర లీటరుకు 520 పాకిస్తానీ రూపాయల మార్కును దాటింది. ప్రపంచంలో అత్యధికంగా ఇంధన ధరలు పెరిగిన దేశాల్లో మయన్మార్ తర్వాత పాకిస్తాన్ రెండో స్థానంలో నిలిచింది. పెరుగుతున్న ధరలను అదుపు చేయడానికి పెట్రోలియం శాఖ మంత్రి అలీ పర్వేజ్ మాలిక్ ఇటీవలే పెట్రోలియం లెవీని ప్రవేశపెట్టారు. దీని కింద రోజువారీగా అంతర్జాతీయ మార్కెట్ ధరల ఆధారంగా ఇంధన ధరలను సమీక్షించే విధానాన్ని తీసుకొచ్చారు. ఈ చర్యలు నిత్యావసర వస్తువులపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడంతో స్థానిక మార్కెట్లలో నిత్యావసరాల ధరలు పెరిగి, సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.

క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఈవెంట్‌లో.. యువతపై మంత్రి వివేక్ కీలక వ్యాఖ్యలు!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, మెయిన్ డెస్క్ :

నిరుద్యోగ యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 'క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్' సరికొత్త ముందడుగు వేసింది. అందుకోసం నేడు టీ-వర్క్ వేదికగా 'ఫ్యూచర్ స్కిల్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2026' సదస్సును వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మంత్రి వివేక్ మాట్లాడూతూ..సక్సెస్ అయ్యాక కొంత మంది యువకులు సమాజాన్ని మరిచిపోతున్నారని మంత్రి వివేక్ వెంకట్ స్వామి అన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీకి అనుకూలంగా యువత స్కిల్స్ నేర్చుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వీటిపై ప్రత్యేకంగా శ్రద్ధవహిస్తుందని అన్నారు. టెక్నాలజీతో యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం భవిష్యత్తులో ఉందని మంత్రి వివేక్ తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు మేమంతా కలిసి దీనికోసం ప్లాన్ చేసి దాదాపుగా 30000 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నామని మంత్రి వివేక్ తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..

లాంగ్వేజ్ సంభందిత రంగాల్లో కూడా మెండైన అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. యువత టెక్నాలజీ రంగంలో కొంచెం కష్టడి కొంత టెక్నాలజీ

స్కిల్స్ పై ఫోకస్ చేస్తే ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని మంత్రి వివేక్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి నూతన సాంకేతికతల్లో యువతకు భారీ ఎత్తున శిక్షణ ఇవ్వడం, పేద విద్యార్థులకు సామాజిక సాధికారత కల్పించడం ఈ సంస్థ ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్ఫూర్తితో ఆర్థిక సహాయం చేసిన ఎర్రగుంట ప్రభాకర్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన వల్లూరి లచ్చమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది, వారి కుటుంబానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో ఎర్రగుంట ప్రభాకర్ 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాండవుల బసవరాజ్ గౌడ్, జూకంటి బాలస్వామి, పాండవుల బసవయ్య గౌడ్, రాగుల బాలయ్య, పల్లపు వెంకట నరసయ్య, మేడి శ్రీనివాసులు, గంధమాల యాదగిరి, జూకంటి రాజు, పల్లపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

అమిత్ షా పర్యటన వేళ.. అరుణాచలంలో తీవ్ర కలకలం.. హైదరాబాద్ యువకులు అరెస్ట్!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సెంట్రల్ డెస్క్ :

తమిళనాడులోని అరుణాచలం ఆలయం (తిరువణ్ణామలై) లో తీవ్ర భద్రతా లోపం తలెత్తింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు ముందు ఇది చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా ఆందోళనలకు దారి తీసింది. కెమెరా అమర్చిన కళ్లద్దాలతో ఆలయంలోకి ప్రవేశించడమే కాకుండా, మూల విగ్రహాలను ఫొటోలు తీశారన్న ఆరోపణలతో హైదరాబాద్ కు చెందిన ఇద్దరు యువకులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు.

అసలేం జరిగిందంటే?

హైదరాబాద్ కు చెందిన భవనీష్, మహేశ్ అనే ఇద్దరు వ్యక్తులు.. ఈ ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోంది. తొలుత సాధారణ భక్తుల్లాగే వీరిద్దరు అరుణాచలం ఆలయంలోకి ప్రవేశించారు. అయితే వారు కెమెరా ఉన్న కళ్లద్దాలను ధరించడాన్ని భద్రతా సిబ్బంది తొలుత గమనించలేదు. దీంతో ఆ స్మార్ట్ గ్లాసెస్ ను ఉపయోగించి.. సీక్రెట్ గా ఆలయంలోని అరుణాచలేశ్వర స్వామి, ఉన్నాములై అమ్మవారి చిత్రాలను వారు తీసినట్లు తెలుస్తోంది.

మరి ఎలా కనిపెట్టారంటే?

సాధారణంగా స్మార్ట్ గ్లాసెస్ లో ఫొటోలు, వీడియోలు తీసేటప్పుడు ఎదుటివారికి తెలిసేలా అందులో ప్రత్యేకమైన ఎల్ఈడీ లైట్లు ఉంటాయి. వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లకుండా కంపెనీలు ఈ సెక్యూరిటీ ఫీచర్ ను ఏర్పాటు చేశాయి. ఈ నేపథ్యంలోనే మూల విరాట్ ను వారు ఫొటోలు తీస్తుండగా.. ఎల్ఈడీ లైట్ బ్లింక్ కావడాన్ని భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై భవనీష్, మహేశ్ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చెక్ చేయగా.. మూల విరాట్ ఫొటోలు కనిపించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఫొటోలు తీసినందున వారిని పోలీసులకు అప్పగించారు.

అమిత్‌షా పర్యటన వేళ ఘటన:

ఇదిలా ఉంటే సాయంత్రం అమిత్ షా తిరువన్నామలై చేరుకొని.. అరుణాచల ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఇలా భద్రతా లోపం బయటపడటం ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్రలో పర్యటిస్తున్న షా.. అనంతరం తమిళనాడు, పుదుచ్చేరిలలో రెండ్రోజులు పర్యటించనున్నారు. సాయంత్రం 4.20 గంటల ప్రాంతంలో ఆయన తిరువన్నామలైకి చేరుకునే అవకాశముంది. సుమారు గంటసేపు ఆలయ పరిసరాల్లో ఆయన గడపనున్నారు. అనంతరం 6 గంటల ప్రాంతంలో పుదుచ్చేరికి బయలుదేరుతారని హోంశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

డా.ర్యాకల శ్రీనివాస్ పేరు మీద పలుచోట్ల అన్నదానాలు, ప్రత్యేక పూజలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో జిల్లా ప్రముఖ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై శాలువాలు కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆశీర్వదించారు. అతి చిన్న వయసులోనే జిల్లాలో మంచి పేరు సంపాదించుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ, ఏ ఆపద వచ్చినా వారికి సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారని పలువురు అన్నారు. పలుచోట్ల అన్నదానాలు ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ... నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ, భువనగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్కా

రాఘవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశవ పట్నం రమేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సందేలా సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పండు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎ.ఆంజనేయులు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఆర్ఎస్కే టీమ్ మెంబర్లు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైనా దూకుడుకు భారత్ కౌంటర్.. 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారిక పేర్లు..

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సెంట్రల్ డెస్క్ :

అరుణాచల్‌ప్రదేశ్‌పై హక్కు కోసం చైనా చేస్తున్న ప్రయత్నాలకు భారత్ మరోసారి గట్టి సమాధానం ఇచ్చింది. రాష్ట్రంలోని 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారికంగా పేర్లు ఖరారు చేసింది. ఈ పేర్లను సర్వే ఆఫ్ ఇండియా రూపొందించే అధికారిక మ్యాపుల్లో చేర్చనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అరుణాచల్‌ప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. తాజాగా పేర్లు ఖరారైన ప్రాంతాల్లో అప్పర్ సుబన్‌సిరి జిల్లాకు చెందిన లాంగ్జూ, మాజా, బిసా వంటి సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. నాలుగు కీలక పర్వత కనుమలు జో లా, రిజా లా, పుకుర్ లా, థాగ్ లాలకు కూడా అధికారిక గుర్తింపు ఇచ్చారు. వీటితో పాటు ఎత్తైన సంభో సరోవర్ సరస్సు, షేర్-ఎ-థాపా స్మారక చిహ్నం కూడా జాబితాలో ఉన్నాయి. అంజావ్, చాంగ్‌లాంగ్, వెస్ట్ కామెంగ్, లోహిత్, తవాంగ్ జిల్లాల్లోని పలు వ్యూహాత్మక ప్రాంతాలకు సైతం పేర్లు ఖరారు చేసినట్లు కేంద్రం



తెలిపింది. సరిహద్దు ప్రాంతాల భౌగోళిక గుర్తింపు మరింత స్పష్టంగా ఉండేలా ఈ చర్య చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

చైనాకు ధీటుగా..

అరుణాచల్‌ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా తరచూ కొత్త పేర్లు ప్రకటిస్తూ వస్తోంది. ఈ చర్యల ద్వారా రాష్ట్రంపై తనకు హక్కు ఉందన్న భావనను కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన కేంద్రం.. సరిహద్దు ప్రాంతాలపై అధికారిక రికార్డులను మరింత బలోపేతం చేసే దిశగా అడుగు వేసింది. కొత్తగా పేర్లు ఖరారైన ప్రాంతాల్లో అనేకం ఇప్పటికే భారత సైనిక మ్యాపుల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇప్పుడు వాటిని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాపుల్లోనూ చేర్చడం ద్వారా దేశ భూభాగానికి సంబంధించిన రికార్డుల్లో మరింత స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. తాజా జాబితాలో భారత్-చైనా సరిహద్దు వివాదంతో ముడిపడిన చారిత్రక ప్రదేశాలు ఉండటం కూడా ప్రత్యేకత సంతరించుకుంది. 1959లో చోటుచేసుకున్న లాంగ్జూ ఘటనతోపాటు 1962 భారత్-చైనా యుద్ధానికి సంబంధించిన ప్రాంతాలు కూడా ఇందులో ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టడం వల్ల భౌగోళిక వాస్తవాలు మారబోవని భారత్ స్పష్టం చేస్తూ వస్తోంది. పేర్ల మార్పిడితో రాష్ట్రంపై భారత సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను ఎవరూ ప్రశ్నించలేరని కేంద్రం ఇప్పటికే తేల్చిచెప్పింది. తాజాగా 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు చేయడం ద్వారా ఈ విషయంలో భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

సూర్యగ్రహణం ఒక్కటే కాదు..
ఆ రోజు విశ్వంలో ఒకేసారి నాలుగు అరుదైన అద్భుతాలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సెంట్రల్ డెస్క్ :

ఖగోళ ప్రేమికులు, అంతరిక్ష పరిశోధకులకు ఆగస్టు 12.. ఓ ప్రత్యేకమైన రోజుగా నిలవబోతోంది. ఆ రోజు విశ్వంలో ఒకేసారి నాలుగు అరుదైన అద్భుతాలు చోటు చేసుకోన్నాయి. సంపూర్ణ సూర్యగ్రహణం ఒక్కటే ఓ అద్భుతం అనుకుంటే.. దాని వెనక మరో నాలుగు ఘటనలు సంభవించబోతోన్నాయి.. ఒక్క రాత్రిలో. ఈ అరుదైన ఖగోళ వింతల కలయిక కోసం అంతరిక్ష పరిశోధకులు, వీక్షకులు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్నారు.12వ తేదీ ఒకే రోజు సంపూర్ణ సూర్యగ్రహణం, గ్రహాల అమరిక, అమావాస్య, పెర్సీడ్ ఉల్కాపాతం ఒకేసారి చోటుచేసుకోనున్నాయి. ఈ వింతలలో మొదటిది సంపూర్ణ సూర్యగహణం. ఇది భారత్ లో కనిపించదు. రష్యా ఉత్తర ప్రాంతాలు, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్, స్పెయిన్, పోర్చుగల్ లల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా, యూరప్, ఆఫ్రికాలోని పలు ప్రాంతాల ప్రజలు పాక్షిక సూర్యగ్రహణాన్ని చూడవచ్చు ఆ రోజున.సంపూర్ణ సూర్యగ్రహణం.. లియోన్- స్పెయిన్, రేక్‌జావిక్- ఐస్‌ల్యాండ్, వలెన్సియా- స్పెయిన్, జరాగోజా- స్పెయిన్ లో సంపూర్ణంగా కనిపిస్తుంది. యాంకరేజ్- అలాస్కా, బోస్టన్- మసాచుసెట్స్, డెట్రాయిట్- మిచిగాన్, ఫెయిర్‌బ్యాంక్స్- అలాస్కా, జూనో- అలాస్కా, న్యూయార్క్, ఫిలడెల్ఫియా, వాషింగ్టన్ డీసీతో పాటు అల్జీరియా, బెర్లిన్, మొరాకో, ఐర్లాండ్, కెనడా, పోలాండ్, పోర్చుగల్, బ్రిటన్, ఇటలీ, గ్రీన్‌ల్యాండ్, ఫ్రాన్స్, రష్యా, స్వీడన్, ట్యునీషియా, ఆస్ట్రియా దేశాల్లో ఈ సూర్యగ్రహణం కనువిందు చేయనుంది.సూర్యగ్రహణానికి ముందే ఆకాశంలో మరో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కానుంది. సౌర కుటుంబంలోని బుధుడు, గురుడు, అంగారకుడు, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే సరళరేఖ పైకి రానున్నాయి. ఈ గ్రహాల కలయికను ప్లానెటరీ అలైన్‌మెంట్ అని పిలుస్తారు. తెల్లవారుజామున సంభవించే ఈ అరుదైన ఘట్టంలో అంగారకుడు, బుధుడు, గురుడు, శని గ్రహాలను సాధారణ కంటితోనే చూడవచ్చు. సుదూరాన ఉన్న యురేనస్, నెప్ట్యూన్ లను వీక్షించడానికి మాత్రం శక్తివంతమైన టెలిస్కోప్ లేదా బైనాక్యులర్స్ అవసరమౌతాయి.అదే రోజు రాత్రి వేళ అంతరిక్షంలో అమావాస్య ఏర్పడబోతోంది. చంద్రుడి వెలుతురు లేకపోవడం వల్ల ఆకాశం పూర్తి కటిక చీకటిమయంగా మారుతుంది. ఈ చీకటి వాతావరణంలో పెర్సీడ్ ఉల్కాపాతాన్ని స్పష్టంగా వీక్షించవచ్చు. సాధారణంగా ప్రతి సంవత్సరం భూమి తన కక్ష్యలో ప్రయాణిస్తూ స్విఫ్ట్ టటిల్' అనే తోకచుక్క వదిలిన అంతరిక్ష శిథిలాల గుండా వెళుతుంది. ఆ సమయంలో వేగంగా భూ వాతావరణంలోకి దూసుకొచ్చే శకలాలు మండిపోయి, ప్రకాశవంతమైన కాంతి రేఖలుగా కనువిందు చేస్తాయి.అమావాస్య చీకటి వల్ల పెర్సీడ్ ఉల్కాపాతాన్ని వీక్షించే వారికి తిరుగులేని అనుభూతి లభించినట్టే. ఆకాశం నిర్మలంగా ఉంటే గంటకు దాదాపు 100 ఉల్కలను కనులారా వీక్షించే అరుదైన అవకాశం లభిస్తుంది.. స్కైగేజర్లకు. 12వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఈశాన్య దిశలో ఉండే పర్సియస్ నక్షత్ర మండలంలో ఈ ఉల్కాపాతాన్ని స్పష్టంగా చూడొచ్చు. ఈ నాలుగు అద్భుతాలు ఒకే చోటు నుంచి వీక్షించడం సాధ్యం కాకపోయినప్పటికీ.. ఇవన్నీ ఒకే రోజున సంభవించడం అరుదు.

తెలంగాణలో సదరం సర్టిఫికెట్ల స్కామ్ లీక్.. 89 మంది ఉద్యోగులపై వేటు!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, మెయిన్ డెస్క్:

దివ్యాంగుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారిలో కొందరి సదరం సర్టిఫికెట్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శారీరక వైకల్యం లేని వారు నకిలీ లేదా నిబంధనలకు విరుద్ధంగా పొందిన సదరం సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలు పొందారా? అనే కోణంలో రాష్ట్రవ్యాప్తంగా విచారణ కొనసాగుతోంది.

89 మంది అనుమానాస్పద జాబితా..

2024లో దివ్యాంగుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారిలో సదరం సర్టిఫికెట్లపై అనుమానాలు ఉన్న 89 మంది ఉద్యోగుల జాబితా తమ వద్ద ఉన్నట్లు తెలిసింది. వీరిలో పలువురి వైకల్య శాతం, సర్టిఫికెట్ జారీ విధానం, ఉద్యోగ నియామక సమయంలో సమర్పించిన మెడికల్ ఫిట్‌నెస్ వివరాలపై పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం.

కామారెడ్డిలో 18 మందిపై అనుమానాలు:

కామారెడ్డి జిల్లాకు సంబంధించి 18 మంది సదరం సర్టిఫికెట్లపై మెడికల్ బోర్డు అనుమానాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. మెడికల్ బోర్డు నివేదిక నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

డిజిపిఎస్సి ఉద్యోగాల మెడికల్ ఫిట్‌నెస్‌లో..

ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన మెడికల్ ఫిట్‌నెస్ పరీక్షల సమయంలో కొందరి సదరం ధ్రువపత్రాలపై అనుమానాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు పొందిన కొందరికి వాస్తవంగా పేర్కొన్న స్థాయిలో శారీరక వైకల్యం ఉందా? సదరం సర్టిఫికెట్లు నిబంధనలకు అనుగుణంగానే జారీ అయ్యాయా? అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

సర్టిఫికెట్లు తప్పైతే ఉద్యోగాలపై వేట?

విచారణలో సదరం సర్టిఫికెట్లు నిబంధనలకు విరుద్ధంగా జారీ అయినట్లు నిర్ధారణ అయితే వాటి రద్దుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదే సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలు పొందినట్లు తేలితే ఉద్యోగాలపై చర్యలు, ఇప్పటివరకు పొందిన జీతాలు, ప్రభుత్వ ప్రయోజనాల రికవరీ వంటి అంశాలపైనా నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇతర జిల్లాల్లోనూ విచారణ?

కామారెడ్డి జిల్లాకు సంబంధించిన మెడికల్ బోర్డు నివేదికలు ఇతర జిల్లాల అధికారులకు కూడా చేరినట్లు సమాచారం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు పొందిన మరికొందరి సర్టిఫికెట్లపైనా పరిశీలన జరిగే అవకాశం ఉంది. విచారణ పూర్తయితే మరిన్ని పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

లోతుగా విచారణ..

విచారణ అధికారి డిపిఆర్ఓ దామోదర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ వ్యవహారంపై విచారణ గోప్యంగా కొనసాగుతోందని, అందువల్ల



పూర్తి నివేదిక సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అసలైన దివ్యాంగులకు అన్యాయం..

దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్‌ను అక్రమంగా ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు నిజమైతే అది అర్హులైన దివ్యాంగ అభ్యర్థుల హక్కులను హరించినట్టే. సదరం సర్టిఫికెట్ల జారీ నుంచి ఉద్యోగ నియామకం వరకు ఎక్కడ లోపం జరిగింది? ఇందులో ఎవరెవరి పాత్ర ఉంది? మధ్యవర్తులు లేదా రాజకీయ అండదండలు ఉన్నాయా? అనే అంశాలపైనా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. దివ్యాంగుల కోటాలో ఉద్యోగాల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారుతున్న వేళ 89 మంది అనుమానాస్పద ఉద్యోగులపై జరుగుతున్న విచారణలో అసలు నిజాలు ఏమిటన్నది అధికారిక నివేదిక వెలువడిన తర్వాతే స్పష్టమవుతుంది.

రాజపేటలో ఘనంగా బీర్ల అనిత జన్మదిన వేడుకలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తాలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి బీర్ల అనిత ఐలయ్య జన్మదినం పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి స్వీట్ లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పంపిణీ చేసారు. తదనంతరం బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ప్యాసింజర్ ఆటో కార్మికులకు గిఫ్టుపంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు మహిళ నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

రాజపేటలో ఘనంగా కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు రాజపేట పట్టణ కేంద్రంలో గాంధీ చౌరస్తా దగ్గర కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఎర్రగోకుల జస్వంత్, కాకళ్ల ఉపేందర్, బూరుగు నర్సిరెడ్డి రాములు నాయక్, లక్ష్మణ నాయక్, చెరుకు కనకయ్య, మంత్రాల సుమన్, బొంగోని ఉప్పలయ్య, పుల్లయ్యమర్ల నాగరాజు, సతయ్య గౌడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు కోయ బాలరాజు, గంధమల్ల సురేష్, చెలిమెడి వెంకటేష్, నీల బాలకృష్ణ, పంబ కర్ణాకర్, జగదీష్, కట్కూరి రమేష్, సోమలింగం, సర్యానారాయన రెడ్డి, భోగ హరినాథ్, కరీం, దేవుల నాయక్, మోత్కూపల్లి బాలకృష్ణ, సీతరాములు, లక్ష్మణ్ నాయక్, జూవీదు, గొల్ల రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదిన వేడుకలు..

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత జన్మదిన వేడుకలు అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని అధికారిక నివాసంలో సప్త శనివార వ్రతం మహోత్సవాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి బీర్ల అనిత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులందరి శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని బీర్ల అనిత కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీర్ల అనిత ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హైదరాబాద్‌కు తరలివచ్చి బీర్ల అనిత కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అనిత ని అభిమానులు, కార్యకర్తలు ఆత్మీయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఆల్ ఇండియా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు సన్మానం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆల్ ఇండియా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వర స్వామి దర్శనానికి వెళుతున్న సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సరాబు సంతోష్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి రమేష్ గుప్తా, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగ కుమార్, బైరి విశ్వనాథం గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్ట రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజినీకాంత్, యువజన నాయకులు కొల్పూర్ నరేష్, దూడల దశరథ, బిర్రు మధు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పెద్దమ్మ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ పెద్దమ్మ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కనకరాజు మాట్లాడుతూ... దేశ్ ముక్ లను, నిజాం నవాబులను దోచి పేద ప్రజలకు పంచిపెట్టిన బహుజన నాయకుడు పండుగ సాయన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్రే సునీల్, అధ్యక్షుడు ఎల్మ కనకరాజు, ఉపాధ్యక్షుడు తలారి కనకయ్య, ప్రధాన కార్యదర్శి కాటబోయిన రాజు, సహాయ కార్యదర్శి బెదరబోయిన సుధాకర్, కోశాధికారి చిట్టుబోయిన చంద్రం, గుండెల మహిపాల్, సలహాదారులు బెదరబోయిన శేఖర్, పారుపల్లి వెంకటేష్, గుండెల రవి, చిరంగి రవి, చెవ్వు రాజు, పోసబోయిన బాలరాజు, ఏను శేఖర్ తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ మియాపూర్‌లో పేలిన బెలూన్ సిలిండర్.. నలుగురికి గాయాలు

హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక జీఎస్ఎం మాల్ సమీపంలో బెలూన్లలో గ్యాస్ నింపేందుకు ఉపయోగించే సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం రేగింది.మాల్ వద్ద బెలూన్లు విక్రయించే వ్యక్తి వద్ద ఉన్న సిలిండర్ పేలడంతో సమీపంలో ఉన్న నలుగురు గాయపడ్డారు. వీరిలో ఐస్ క్రీమ్ బండి నడుపుకునే ఓ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అతడిని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక కళాశాల విద్యార్థిని, ఒక ఐటీ ఉద్యోగినితో పాటు మరో వ్యక్తి ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.



కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి

ఆగస్టు 10 జైలు బరో జయప్రదం చేయండి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 08, నారాయణ ఖేడ్ :
సీఐటీయూ, ఎఐఎడబ్ల్యూయూ, ఎఐకెయస్ పిలుపు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల కేంద్ర కమిటీల పిలుపుమేరకు ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, నారాయణఖేడ్ మండల కేంద్రంలో జీపు జాత రైతు సంగం జిల్లా అధ్యక్షులు జైరాజ్ జండా ఊపి జాత ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంగం జిల్లా అధ్యక్షులు జైరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా 10 శాతం మంది కార్పొరేట్ శక్తుల కొమ్ముగాస్తూ, వారిని శతకోటీశ్వరులుగా తీర్చిదిద్దుతూ, నూటికి 90 శాతం గా ఉన్నటువంటి కార్మికులు, కర్షకులు, పేదలపై భారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లు గా తీసుకువచ్చి యాజమాన్యాల కే హక్కులు కల్పిస్తూ కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కును తొలగిస్తూ కనీస వేతనాలు, కనీస సౌకర్యాలను అడగొద్దంటూ యాజమాన్యాలకు కట్టు బానిసలుగా కార్మికులను మార్చే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని కార్మిక వర్గం అంతా తిప్పి కొట్టాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను రాజులుగా చేస్తామని పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి కనీసం మద్దతు ధర కల్పిస్తామన్నటువంటి కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలైనా రైతులకు కనీసం మద్దతు ధర కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు కల్పించడం లేదని మహిళా సోదరీమణులందరూ కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని అన్నారు. నూటికి 90 శాతం గా ఉన్నటువంటి పేదలపై గ్యాస్, పెట్రోలు, డీజీల్, నిత్యవసర సరుకులు ధరలు పెంచి ప్రజలపై

ధారాలను మోపుతూ అంబానీ, ఆదానీ లాంటి కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి వారిని శతకోటీశ్వరులుగా పెంచడమే కేంద్ర ప్రభుత్వ నైజం అని, ప్రజానికమంతా ఆగస్టు 10న జైలు భరో కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎన్.రమేష్ కూలిసంగం నాయకులు రాంలాల్ ఆటో యూనియన్ అధ్యక్షులు రాజు మున్సిపల్ నాయకులు చంద్రకళ రవి సాయమ్మ సిద్దమ్మ బేబీ నర్సమ్మ యేసు బలప్ప తదితరులు పాల్గొన్నారు.

చికాగోలో ఘోరం.. కుళ్లిన స్థితిలో 50 మృతదేహాలు లభ్యం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08 :
అమెరికాలోని చికాగోలో అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానిక సౌత్ చికాగో చాపె ఫ్యూనరల్ హోమ్‌లో ఎలాంటి శీతలీకరణ (ఫ్రిజ్) సౌకర్యం లేకుండా, సరిగ్గా భద్రపరచని 50కి పైగా మృతదేహాలు కుళ్ళిన స్థితిలో గురువారం బయటపడటం కలకలం రేపింది. ఈ భయానక ఘటనపై పోలీసులు, ఇల్లినాయిస్ రాష్ట్ర అధికారులు వెంటనే రంగంలోకి దిగి విస్తృత దర్యాప్తు ప్రారంభించారు.ఫ్యూనరల్ హోమ్ నుంచి గత కొన్ని నెలలుగా తీవ్రమైన దుర్వాసన వస్తోందని స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించడంలో ఆలస్యం జరిగిందనే విమర్శలున్నాయి. కుళ్ళిపోయిన మృతదేహాలు ఫ్రిజ్‌లో లేకపోవడం వల్ల వాటిపై ఈగలు, పురుగులు పట్టి అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మృతదేహాలను గుర్తించడానికి, వాటి డెత్ సర్టిఫికెట్లు సేకరించడానికి సమయం పడుతుందని, పూర్తిగా పరిశీలించిన తర్వాతే కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తామని కుక్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ కార్యాలయం వెల్లడించింది.ఈ ఫ్యూనరల్ హోమ్ నిర్వహిస్తున్న జోహన్నా మోర్గాన్ అనే ఫ్యూనరల్ డైరెక్టర్ లైసెన్స్‌ను బుధవారం రాష్ట్ర అధికారులు తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. పబ్లిక్ సేఫ్టీకి ఈమె కార్యకలాపాలు ప్రమాదకరంగా మారాయని, నిబంధనలకు విరుద్ధంగా మృతదేహాలను వదిలేశారని ఇల్లినాయిస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ అండ్ ప్రొఫెషనల్ రెగ్యులేషన్ తెలిపింది. ఇక ఈ సంస్థ ప్రెసిడెంట్‌గా ఉన్న ఆమె భర్త క్లార్క్ మోర్గాన్ లైసెన్స్ ఇప్పటికే 2024లో రద్దయింది.గతంలో వీరు చికాగో హైట్స్‌లో నిర్వహించిన ఒక క్రిమేటోరియంలోనూ ఇలాగే నిబంధనలకు విరుద్ధంగా మృతదేహాలను దాచడం, వందలాది మంది బూడిదలను కుటుంబాలకు

అప్పగించకపోవడం వంటి అవకతవకలు బయటపడటంతో దాని లైసెన్స్‌ను అధికారులు రద్దు చేశారు. తాజాగా ఈ కొత్త ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాల గుర్తింపు కోసం పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అమెరికాలో గత కొన్ని సంవత్సరాలుగా శవాల భద్రతలో ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు తరచూ వెలుగు చూస్తుండటం గమనార్హం.

పాకిస్తాన్‌లో భగత్ సింగ్‌ను ఉరితీసిన చోటు ఇప్పుడెలా ఉందో తెలుసా?

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08 :
భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అమరవీరులైన షహీద్ భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల ప్రాణత్యాగం చెరగని ముద్ర వేసింది. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఈ ముగ్గురు వీరులను 1931 మార్చి 23న అవిభక్త భారతదేశంలోని లాహోర్ సెంట్రల్ జైలులో బ్రిటీష్ ప్రభుత్వం ఉరితీసింది. అయితే దశాబ్దాల కాలంలో ఆనాటి లాహోర్ జైలు ఉన్న ప్రాంతం నేడు ఎలా మారిందనే విషయాన్ని పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన ఓ యాత్రికుడు తన కెమెరాలో బంధించడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

జైలు ప్రాంగణం నుంచి షాద్మాన్ చౌక్ వరకు..
పాకిస్తాన్‌లోని లాహోర్‌లో పర్యటించిన ఓ భారతీయ పర్యాటకుడు స్థానికులను విచారించి భగత్ సింగ్‌ను ఉరితీసిన ప్రదేశానికి చేరుకున్నాడు. ఒకప్పుడు సెంట్రల్ జైలులో భాగంగా ఉన్న ఉరితీత ప్రాంగణం



కాలక్రమేణా జైలు కూల్చివేత తర్వాత ప్రస్తుతం షాద్మాన్ చౌక్ అనే ప్రధాన కూడలిగా మారినట్లు ఆయన తెలిపారుయ ఈ చౌరస్తా వద్ద నిలబడి తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకోవడంతో అనేక మంది భారతీయులు ఆ చారిత్రక ప్రదేశాన్ని చూసి గర్వంతో భావోద్వేగానికి గురయ్యారు.పాకిస్తాన్‌లోని కేవలం ఉరితీసిన కూడలినే కాకుండా.. ఫైసలాబాద్‌లోని భగత్ సింగ్ పూర్వీకుల ఇంటిని కూడా కొందరు స్థానిక మేధావులు, చరిత్రకారులు సంరక్షిస్తుండటం విశేషం. అంతే కాకుండా స్వాతంత్ర్యానికి పూర్వం నాటి భవనాలు, బ్రిటీష్ అధికారి సాండర్స్ పై దాడి జరిగిన పరిసరాలను కూడా ఆ భారతీయ యాత్రికుడు తన వీడియో ద్వారా ప్రపంచానికి చూపించారు.

షాద్మాన్ చౌక్ కు భగత్ సింగ్ పేరు పెట్టాలని డిమాండ్:
ఆ వీడియో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన ముగ్గురు యోధులకు గౌరవసూచకంగా పాకిస్తాన్ ప్రభుత్వం ఆ షాద్మాన్ కూడలికి "షహీద్ భగత్ సింగ్ చౌక్" అని పేరు పెట్టాలని.. అక్కడ వారి స్మారక చిత్రాలను లేదా విగ్రహాలను ఏర్పాట్లు చేయాలని నెటిజన్లు కోరుతున్నారు. విభజన జరిగినప్పటికీ.. దేశం కోసం పోరాడిన అమరవీరుల పట్ల సరిహద్దులకతీతంగా ఉన్న గౌరవభావానికి ఈ ఘటన ప్రతీకగా నిలిచింది.

యూపీఐ ఛార్జీలపై కేంద్రం కీలక ప్రకటన

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, సెంట్రల్ డెస్క్ :
యూపీఐ చెల్లింపులపై ఛార్జీల గందరగోళంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సాధారణ ప్రజలకు, వినియోగదారులకు యూపీఐ చెల్లింపులు పూర్తి ఉచితంగానే కొనసాగుతాయని భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం స్పష్టం చేసింది. భవిష్యత్తులో పరిమిత సంఖ్యలో ఉండే పెద్ద వ్యాపార లావాదేవీలకు మాత్రమే నామమాత్రపు 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' ప్రవేశపెట్టే ఆలోచన ఉందని.. సాధారణ వ్యక్తి నంచి వ్యక్తికి జరిగే లావాదేవీలపై ఎలాంటి రుసుము ఉండదని తేల్చి చెప్పింది.

చట్ట సవరణల వెనుక అసలు ఉద్దేశం:
పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ చట్టం-2007 సవరణ బిల్లును లోక్ సభలో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సవరణల వల్ల ఓ వ్యక్తి తన కుటుంబసభ్యులు లేదా స్నేహితుల బ్యాంకు అకౌంట్లకు యూపీఐ ద్వారా పంపే వ్యక్తిగత నగదు లావాదేవీలకూ

ఛార్జీలు వర్తించవు. ఈ సవరణల ఆధారంగా ఎన్పీసీఐ నేతృత్వంలోని కమిటీ భవిష్యత్తులో మర్చంట్ ఛార్జీలపై నిర్ణయం తీసుకుంటుంది.ప్రభుత్వం ప్రకారం..: ఒకవేళ ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్) ఛార్జీలను ప్రవేశపెడితే అవి ఓ నిర్దిష్ట పరిమితికి మించిన పరిమిత వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తిస్తాయి. ఈ ఛార్జీలు నామమాత్రంగా ఉంటాయి. డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ లావాదేవీలకు వర్తించే ఎండీఆర్ కంటే గణనీయంగా తక్కువగా ఉంటాయి. ఒకవేళ ఎండీఆర్‌ను ప్రవేశపెడితే, అది పరిమితి ఆధారితంగా ఉంటుందని, అన్ని యూపీఐ లావాదేవీలకు గుడ్డిగా వర్తించదని ప్రభుత్వం తెలిపింది. యూపీఐ విధానంపై విదేశీ లేదా బాహ్య ఒత్తిళ్లు ఉన్నాయనే ఆరోపణలను ఆర్థిక మంత్రిత్వ శాఖ పూర్తిగా తోసిపుచ్చింది.

రికార్డు స్థాయిలో యూపీఐ చెల్లింపులు:
2016లో ప్రారంభమైన యూపీఐ నేడు ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన రియల్-టైమ్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థగా అవతరించింది. 2026 జులై ఒక్క నెలలోనే యూపీఐ ద్వారా రూ.29.9 లక్షల కోట్ల విలువైన రూ.2,366 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా 11 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలో యూపీఐ సురక్షితంగా, సుస్థిరంగా కొనసాగేందుకే ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని, అనవసర పుకార్లు నమ్మవద్దని పౌరులకు కేంద్రం విజ్ఞప్తి చేసింది.

సాహిత్యంలో లెజెండ్ గద్దరన్న

గద్దర్ వర్ధంతి సభలో జన నాట్యమండలి నాయకుడు సంజీవ్

హనుమకొండలో ఘనంగా గద్దర్ వర్ధతి సభ

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, తెలంగాణ బ్యూరో : జనం సమస్యలకు జనం బాషను, జనం యాసను, భౌతికవాదాన్ని జోడించి సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టించిన గొప్ప కవి, కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాహిత్యంలో లెజెండ్ అని జననాట్యమండలి నాయకుడు సంజీవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో గద్దర్ గళం ఆధ్వర్యంలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3వ వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. తరతరాలుగా దేశంలో జరుగుతున్న దోపిడి, దేశ భూస్వామ్య, పాలకుల దోపిడీకి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ తోడై దోపిడి ఎలా కొనసాగిందో, ఆ దోపిడిలో చిక్కుకున్న ప్రజలు ఎలా విలవిలలాడారో గద్దర్ ప్రతి పాటలో కనపడుతుందని అన్నారు. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, పాలకుల దోపిడి, పోలీసుల ప్రవర్తనపై ప్రజల బాషలో, పలు భాషల్లో పాడి ప్రజలను చైతన్యం చేసి ప్రజా యుద్ధానికి సిద్ధం చేసిన యుద్ధ నౌక గద్దర్ ప్రపంచంలోనే గొప్పవాడని అన్నారు. గద్దర్ అజ్ఞాతంలో ఉన్నపుడు అన్న కోసం మూడు సంవత్సరాలు ఆటో నడిపి గద్దరన్నను సాధుకున్నట్లు ఆవేదనతో మాట్లాడాడు. సాంస్కృతిక ఉద్యమంలో నిర్మాణాత్మకమైన సమస్యల గురించి గద్దర్ వ్రాశాడని, సామ్రాజ్యవాదం గురించి, అమెరికా దోపిడి గురించి రచించి పాడిన గద్దర్ కార్మికుల గురించి, కర్షకుల గురించి, మహిళల గురించి, కూలీల గురించి, తల్లుల త్యాగం గురించి, విద్యార్థుల

త్యాగాల గురించి ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా చైతన్యపరిచి తన జీవితాంతం పోరాటం చేశాడని అన్నారు. ఆయా వర్గాల సమస్యలపై, ప్రజల విముక్తికై గద్దరన్న పాడిన పాటలను సంజీవన్న పాడి సభను ఉత్తేజపరిచారు. గద్దరన్న ఆశయ సాధన కోసం ఆయన లాగ అంకితభావంతో కృషి చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్యూడలిజంతో ప్రజాస్వామిక చర్చలు సాధ్యం కావని, అందుకే పీడిత వర్గాలు విప్లవించాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ... పాలకులు గద్దర్ పేరును మాత్రమే వాడుకుంటున్నాయని, ఆయన ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నారని విమర్శించారు. గౌరవ అతిథి యశపాల్ మాట్లాడుతూ, జనపదాలను విప్లవీకరించాలనే లక్ష్యంతో గద్దర్ అద్భుతమైన పాటలు రాశాడని వివరించారు. గద్దర్ పేరుతో ఒక సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలో ఏర్పాటు చేయాలని ప్రొ. తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎగ్గడి సుందర్ రామ్ స్వాగతం పలుకగా సిపిఎం నాయకులు చుక్కయ్య, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు రమక్క, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లన్న, అసంఘటిత కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు నలిగింటి చంద్రమౌళి, డి బి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, డాక్టర్ మంద వీరస్వామి, తెలంగాణ శ్యాం, సీనియర్ న్యాయవాదులు పులి సత్యనారాయణ, రామస్వామి, షేక్ అబ్దుల్ నబీ, విలాసాగరం సురేందర్ గౌడ్, బండి మొగిలి, సారంగపాణి, రాచకొండ ప్రవీణ్ కుమార్, వివిధ సంఘాల నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, నున్న అప్పారావు, నరోత్తమ్ సూరీ, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, కోండ్ర నరింగరావు, దూడల సాంబయ్య, సింగారపు అరుణ న్యాయవాదులు గురిమిల్ల రాజు, ప్రభంజన్, రాజేందర్, చెరిపెల్లి ఆనంద్, కామ్రేడ్ వివిధ సంఘాల నాయకులు గుమ్మడిరాజు సాంబయ్య, జనగాం కుమారస్వామి, కన్నం సునీల్, అంకేశ్వరపు రాంచందర్, శ్యాం, చారువాక, ఓంబ్రహ్మమ్, కళక్క, రాదక్క, మాదాసి సురేష్, కెదాసి మోహన్ సంఘి ఎలేందర్, కేడల ప్రసాద్, కన్నాల రవి, అంబాల అనిల్, ప్రముఖ కవులు కళాకారులు బి.కె, మచ్చ దేవేందర్, గద్దర్ సాంబయ్య, యోచన, దార దేవేందర్, రామంచ భరత్, సుదమల్ల అశోక్, సురేష్ మహాజన్, మైస ఎర్రన్న, సారంగపాణి, జూపాక శివ, పుల్యాల నరేష్, జోగు రాజు భరత్, డప్పు శ్రీకాంత్, తండ సదన్న, తోట కైలాస్, ఎండి రజియా, ఎర్రబెల్లి విజయ, లోహిత రవి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో మార్పు కేవలం జెన్-జీ యువతతోనే సాధ్యం

దేశ అభివృద్ధి కోసం యువత రాజకీయాల్లోకి రావాలి

యువత తల్చుకుంటే రాజకీయాలు మారిపోతాయి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువత కోసమే

రాజకీయాలే మన బ్రతుకులను మారుస్తాయి

సెప్టెంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేస్తా

యూత్ మీటప్ విత్ కార్యక్రమంలో

పాల్గొన్న తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 08, తెలంగాణ బ్యూరో :

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హన్మకొండ జిల్లా అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన "యూత్ మీటప్ విత్ తీన్మార్ మల్లన్న" కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినులు, జెన్ జీ యువతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో మార్పు కేవలం జెన్-జీ యువతతోనే సాధ్యమని, సాంకేతికతను ఆయుధంగా మలచుకొని వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జెన్-జీ అంటే సాంకేతిక విప్లవం: సమావేశంలో మల్లన్న జెన్-జీ యువతను నిర్వచిస్తూ, 29 సంవత్సరాల లోపు వయసున్న వారంతా జెన్-జీ కిందకు వస్తారని తెలిపారు. తన తరం సెల్ ఫోన్లు లేని కాలంలో ఉత్తరాలతో బతికిందని, కానీ నేటి తరం పుట్టడమే సెల్ ఫోన్లతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పుట్టిందని ఆయన కొనియాడారు. కేవలం ఐదు సెకన్లలో సమాచారాన్ని సృష్టించగల ఈ తరం, రాజకీయాల్లో కూడా అంతే వేగంగా మార్పు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రాజకీయాల్లో యువత పాత్ర - ఇన్ఫ్లుయెన్స్ పవర్!

తమిళనాడు రాజకీయాలను ఉదాహరణగా చూపిస్తూ, అక్కడ నటుడు విజయ్ పార్టీ కోసం జెన్-జీ యువత కేవలం ఇన్ఫ్లుయెన్స్ ద్వారా ప్రచారం చేసి అద్భుతాలు సృష్టించారని మల్లన్న వివరించారు. డబ్బులు పంచకుండానే యువత తమ తల్లిదండ్రులను ఒప్పించి ఓటు వేయించారని, అదే చైతన్యం తెలంగాణలో రావాలని ఆయన కోరారు. రాజకీయాలు అంటే బురద అని భయపడకుండా, అధికారం అనేది ఒక బాధ్యతగా భావించి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడమే కాకుండా వేసిన ఓటును వాపస్ తీసుకునే హక్కు ప్రజలకు ఉండటమే 'రైట్ టు రీకాల్'. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే, పని చేయని ఎమ్మెల్యేలను ఐదేళ్ల పదవీ కాలం ముగియకముందే తొలగించే విధంగా ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని మల్లన్న హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ వర్గాలైన బీసీ పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే ఖచ్చితంగా బీసీ ముఖ్యమంత్రి అవసరమని మల్లన్న పేర్కొన్నారు. 1952 నుండి ఇప్పటివరకు తెలంగాణలో ఒక్క బీసీ కూడా ముఖ్యమంత్రి కాలేదని, తక్కువ సంఖ్యలో ఉన్నవారే మెజారిటీ ప్రజలను పాలిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బీసీ ముఖ్యమంత్రి రావడం వల్ల జనాభాలో 60% ఉన్న బీసీలకు మరియు ఇతర మెజారిటీ వర్గాలకు సరైన గుర్తింపు, న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రశ్నోత్తరాల వేదిక: మల్లన్న సూటి సమాధానాలు

యువత అడిగిన పలు క్లిష్టమైన ప్రశ్నలకు మల్లన్న తనదైన శైలిలో సమాధానాలిచ్చారు:

ప్రశ్న: మీరే 20 ఏళ్ల యువకుడైతే ఏం చేస్తారు?

మల్లన్న: నేను తప్పకుండా రాజకీయాలనే ఎంచుకుంటాను. అధికారం ఉంటేనే వ్యవస్థను మార్చడం సాధ్యమని నమ్ముతాను అని సమాధానం ఇచ్చారు.

ప్రశ్న: ఉద్యోగాల్లో కులం ఎందుకు అడ్డువస్తుంది?

మల్లన్న: రిజర్వేషన్ల కంటే ముందు కులాన్ని తీసేయాలి. కులం అనే కుంపట్లో ఈ రాజకీయ నాయకులు మనల్ని ఇరికించి దోచుకుంటున్నారు. ఎడ్యుకేషన్ అందరికీ ఫ్రీగా ఉంటే ప్రతిభకే ప్రాధాన్యత దక్కుతుందనీ అన్నారు.

ప్రశ్న:బీసీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి?

మల్లన్న:60% ఉన్న బీసీలకు ఇప్పటి వరకు ఒక్క సీఎం పదవి కూడా దక్కలేదు. మెజారిటీ వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే బీసీ నాయకత్వం అవసరమని,ఆ నాయకత్వం కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టిందని అన్నారు.

ప్రశ్న:మీది ప్రేమ వివాహమా?

మల్లన్న:తన భార్యది ఎస్సీ సామాజిక వర్గమని, తాను బీసీ అని, కాకతీయ యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో పరిచయమై తొమ్మిదేళ్ల తర్వాత పెళ్లి చేసుకున్నామని తన వ్యక్తిగత జీవితాన్ని పంచుకున్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యాలు -

తమ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే విప్లవాత్మక మార్పులను మల్లన్న ప్రకటించారు.

రైట్ టు రీకాల్: పనిచేయని ఎమ్మెల్యేలను ఐదేళ్ల లోపే వెనక్కి పిలిచే హక్కును ప్రజలకు కల్పిస్తామన్నారు.

ఉచిత విద్య & వైద్యం:

కేజీ నుంచి పీజీ వరకు రూపాయి ఖర్చు లేని కార్పొరేట్ స్థాయి విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

మహిళా సాధికారత:

అసెంబ్లీలోని 119 స్థానాల్లో 50% అంటే 59 సీట్లు మహిళలకే కేటాయిస్తామని స్పష్టం చేశారు.

విద్యా బడ్జెట్:రాష్ట్ర బడ్జెట్‌లో విద్య కోసం 20% నిధులు కేటాయిస్తామని తెలిపారు.

నిరుద్యోగ నిర్మూలన: యువతను కేవలం ఉద్యోగస్తులుగా కాకుండా, పది మందికి ఉపాధి ఇచ్చే బిజినెస్ ఓనర్లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.

యువతకు మల్లన్న సలహాలు:

కాజీపేట రైల్వే స్టేషన్‌లో టీ అమ్ముకున్న తాను ఈరోజు ఎమ్మెల్సీగా ఎదిగానంటే అది పట్టుదల వల్లేనని మల్లన్న గుర్తు ? వారికి నా పార్టీలో చోటు లేదు, కేవలం ధైర్యవంతులే రావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. తన పోరాటాన్ని ఉధృతం చేస్తూ సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వాలు ఇచ్చే కంట్రోల్ బియ్యం కోసం కాకుండా, మీ ఆత్మగౌరవం కోసం, నాణ్యమైన భవిష్యత్తు కోసం

పోరాడాలని యువతకు దిశానిర్దేశం చేశారు.

యూపీఐ ఛార్జీలపై మరింత స్పష్టతనిచ్చిన కేంద్రం

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై వినియోగదారుల నుంచి ఎలాంటి రుసుములు వసూలు చేయబోమని కేంద్ర ప్రభుత్వం శనివారం స్పష్టం చేసింది. భవిష్యత్తులో వ్యాపార లావాదేవీల కోసం 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) అమలు చేసినప్పటికీ, అది కేవలం నిర్దిష్ట పరిమితికి మించిన లావాదేవీలపై మాత్రమే ఉంటుందని, అది కూడా నామమాత్రంగానే ఉంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007కు ప్రతిపాదించిన సవరణలపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ స్పష్టతనిచ్చింది. యూపీఐ ద్వారా వ్యక్తుల మధ్య జరిగే (పీ2పీ) లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని పేర్కొంది. వ్యాపారులపై అకస్మాత్తుగా ఎండీఆర్ భారం మోపబోమని, ఒకవేళ రుసుములు ప్రవేశపెట్టినా అవి డెబిట్ లేదా క్రెడిట్ కార్డులపై విధించే ఛార్జీల కంటే చాలా తక్కువగా ఉంటాయని వివరించింది. యూపీఐ వ్యవస్థ దీర్ఘకాలిక మన్నికను కాపాడటంతో పాటు, సాంకేతిక అభివృద్ధి, సైబర్ భద్రతను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతోనే ఈ సవరణలు చేపడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సదరు బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన అనంతరం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని కమిటీ ఎండీఆర్ అమలుపై తుది నిర్ణయం తీసుకోనుంది. 2026 జులై నెలలో యూపీఐ ద్వారా రూ. 29.9 లక్షల కోట్ల విలువైన 2,366 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. ఈ వ్యవస్థ శరవేగంగా విస్తరిస్తున్న క్రమంలో, దాని నిర్వహణకు, సాంకేతిక భద్రతకు నిరంతర పెట్టుబడులు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఇదే తరుణంలో వినియోగదారులకు యూపీఐ సేవలు ఎప్పటికీ ఉచితంగానే అందుతాయని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ సైతం స్పష్టం చేశారు. ఇప్పటికే పేమెంట్స్ కౌన్సిల్, ఫోన్ పే యాజమాన్యం కూడా యూపీఐ ఛార్జీలపై వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.

జియో యూజర్లకు కొత్త ఓటీటీ ప్లాన్లు.. త్రైమాసిక, వార్షిక ఆప్షన్లు!

ప్రముఖ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో తన ఓటీటీ రేంజ్ ని మరింత విస్తరించింది. దీర్ఘకాలిక ప్లాన్లను ఆశించే వినియోగదారుల కోసం త్రైమాసిక, వార్షిక ఓటీటీ పాస్‌లను కొత్తగా ప్రవేశపెట్టింది. రూ. 550, రూ. 2,000 ధరలతో అందుబాటులోకి వచ్చిన ఈ ప్లాన్‌ల ద్వారా డేటా ప్రయోజనాలతో పాటు ప్రీమియం స్ట్రీమింగ్ సేవలను పొందవచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ. 200 నెలవారీ ప్లాన్‌కు అదనంగా ఈ నూతన ప్లాన్లను జియో పరిచయం చేసింది.

రూ. 550 ప్లాన్

ఈ ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇందులో 90 జీబీ హై-స్పీడ్ డేటాతో పాటు అపరిమిత 5జీ సేవలు లభిస్తాయి. మూడు నెలల కాలపరిమితి లేదా వార్షిక బేస్ ప్లాన్ కలిగిన వినియోగదారులు ఈ ప్యాక్‌ను ఎంచుకోవచ్చు.

రూ. 2,000 ప్లాన్

ఈ ప్లాన్ కాలపరిమితి 365 రోజులు. ఇది 365 జీబీ హై-స్పీడ్ డేటా, అపరిమిత 5జీ సేవలను అందిస్తుంది. అయితే, కేవలం వార్షిక బేస్ ప్లాన్ కలిగిన వారు మాత్రమే ఈ ప్యాక్‌ను యాక్టివేట్ చేసుకునే వెసులుబాటు ఉంది.

ఈ మూడు రకాల ఓటీటీ పాస్‌లలోనూ వాయిస్ కాలింగ్ సౌకర్యం ఉండదు. అయితే, యూట్యూబ్ ప్రీమియం, జియోహాట్‌స్టార్ మొబైల్, అమెజాన్ ప్రైమ్ వీడియో (ప్రైమ్ లైట్/మొబైల్ ఎడిషన్), సోనీలివ్, జీ5, సన్‌నెక్స్ట్ వంటి 15కు పైగా ప్రీమియం ఓటీటీ యాప్‌లను వీటి ద్వారా యాక్సెస్ చేయవచ్చు. వీటితో పాటు జియోటీవీ ద్వారా 1,000కి పైగా లైవ్ టీవీ ఛానెళ్లను వీక్షించే అవకాశం ఉంది. ఆగస్టు 7 నుంచి ఈ కొత్త ప్లాన్లు మైజియో యాప్, జియో అధికారిక వెబ్‌సైట్, అధీకృత రిటైల్ కేంద్రాలలో రీఛార్జ్ కోసం అందుబాటులోకి వచ్చాయి. దీర్ఘకాలిక సబ్‌స్క్రైబర్లకు అంతరాయం లేని వినోదాన్ని, అత్యుత్తమ విలువను అందించడమే ఈ ప్లాన్‌ల ప్రధాన ఉద్దేశమని జియో వెల్లడించింది.

కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు: కేటీఆర్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దైవబలం సిద్ధించాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, యాగాలు నిర్వహిస్తూనే ప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయం, రైతాంగ సమస్యలపై కనీస అవగాహన లేదని ఆయన ఆరోపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆ జిల్లాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. గోదావరి బోర్డు సమావేశంపై ప్రభుత్వ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ 24 గంటల విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. 'హైడ్రా' పేరుతో పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో భారీ పోరాటానికి సిద్ధమవుతామని కేటీఆర్ హెచ్చరించారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.